ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేది.29-08-2024.

## హెల్మెట్ ధారణ- రోడ్డు ప్రమాదాల నివారణ మరియు సైబర్ భద్రత పై అవగాహన సదస్సు మరియు బైక్ ర్యాలీని నిర్వహించిన ఎస్.టి.ఆర్.జిల్లా పోలీసులు.

సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా సైబర్ భద్రత ఆవశ్యకతపై విద్యార్థులుకు మరియు ప్రజలలో హెల్మెట్ పై అవగాహన కల్పించేందుకు ఈ రోజు నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజశేఖర బాబు ఐ.పి.ఎస్.గారు జెండా ఊపి సుమారు 500 మోటారు వాహనాలు (బైకులు) తో ర్యాలీని ప్రారంబించడం జరిగింది. ఈ ర్యాలీ కే.బి.ఎస్ కళాశాల వద్ద నుండి మొదలై చిట్టి నగర్ సర్కిల్ - యూ టర్న్ –కే.బి.ఎస్ కళాశాల వరకు వినూత్నంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ

ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతుండడంతో , ప్రజలలో ప్రతి ఒక్కరికి కూడా దీని మీద అవగాహన తీసుకురావాలని ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్న రీతిలో సైబర్ కమాండోలు, సైబర్ సోల్జర్స్ కలిసి సైబర్ సిటిజెన్ యాప్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలను సైబర్ సిటిజన్స్ గా తయారు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

దేశంలో సెల్ ఫోన్ కలిగి ఉన్న ప్రతి వ్యక్తి రాబోయే రోజుల్లో ఈ సైబర్ నేరాల ప్రమాదం పొంచి ఉన్నది మరియు వీటి బారిన పడటం కూడా చాలా బాధాకరం. అందుకే ముందుగా నేరం జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సైబర్ సిటిజెన్ యాప్ తయారుచేసి అందులో లోపలు రక రకాల మోసాలను అమర్చి అవి ఏ రకంగా జరుగుతాయి అని తెలయజేయడం , 200 మంది సైబర్ కమాండోలను వీరి ద్వారా 2000మంది సైబర్ సోల్జర్స్ ను తీర్చి దిద్ది వారి ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసి సైబర్ సిటిజన్స్ గా తయారు చేయడం, ముఖ్యంగా మన విజయవాడ నగరాన్ని

మరియు పోలీస్ కమిషనరేట్ పరిధిని సైబర్ నేర రహితం గా తీర్చిదిద్దాలని మరియు ఈ కాలేజీలోనే 300 మంది సోల్జర్స్ తయారు చేయడం సంతోషం కలిగించిందని అన్నారు.

ద్విచక్ర వాహనదారులకు మరియు ప్రజలకు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణకు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, "సేఫ్టీ ఫస్ట్ హెల్మెట్ మస్ట్" అను నినాదంతో హెల్మెట్ యొక్క ఆవశ్యకత తెలియజేయడానికి ,రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారే మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు. ముఖ్యంగా యువత వాహనాలను నడిపే సమయంలో ఎంతో జాగ్రత్త వహించాలి. ఎక్కడా నిర్లక్ష్యంగా మరియు ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, మీ ఇంటిలోని వారు మీ మీద చాలా ఆశలు పెట్టుకుని జీవిస్తారని తెలియజేశారు.

ద్విచక్ర వాహనదారులను రోడ్డు ప్రమాదాల బారి నుండి రక్షించే ప్రయత్నంలో భాగంగా హెల్మెట్ల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది.అని అన్నారు.

<u>అనంతరం పోలీస్ కమిషనర్ గారు జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది</u>

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ గారి తోపాటు, డి.సి.పి.లు టి.హరికృష్ణ, చక్రవర్తి ,నార్త్ ఏ.సి.పి. శ్రీ ఏమ్.రాజ రావు గారు,గద్దె శేషగిరిరావు లైన్స్ క్లబ్ 316డి జిల్లా గవర్నర్, ఇన్స్పెక్టర్లు గుణరామ్, పి.శ్రీను, ,సబ్ ఇన్స్పెక్టర్లు మూర్తి , ,ఇతర అధికారులు, లైన్స్ క్లబ్ నిర్వాహకులు మరియు 200 మంది సైబర్ కమాండోలు, 1000మంది కళాశాల విద్యార్థులు సైబర్ సోల్జర్స్ పాల్గొన్నారు.